సాక్షి
తిరుపతి
శుక్రవారం । 9 । మే । 2025



గంగమ్మా.. కరుణించమ్మా

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి గురువారం సారె సమర్పించారు. - 10లో



నయా ఫాసిజాన్ని ఎదుర్కొందాం

భారత్‌లో నయా ఫాసిజాన్ని ఎదుర్కోవాలని సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిం ఎంఏ.బేబి పిలుపునిచ్చారు. - 10లో



దుమ్ము..ఎగజిమ్ము

గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు వరదయ్యపాళెం వాసులకు కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. - 10లో

న్యూస్‌రీల్

లీజు ముగిసిన గనులను స్వాధీనం చేసుకోవాలి



నెల్లూరు ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న శిరీష

సైదాపురం: మండలంలో లీజు ముగిసిన గనులను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర కృత్య అకాడమీ మాజీ చైర్ పర్సన్ పొట్టేళ్ల శిరీషాయాదవ్ కోరారు. ఆమె గురువారం నెల్లూరు ఆర్డీవో అనూషకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. భారత గనుల మంత్రిత్వ శాఖ క్వార్ట్జ్ ఖనిజాన్ని మేజర్ మినరల్‌గా ప్రకటించిందన్నారు. ఈ క్రమంలో గనులు, ఖనిజాలు అభివృద్ధి, నియంత్రణ చట్టం 1957 ప్రకారం ఇక్కడ ఎటువంటి అక్రమ మైనింగ్ జరగకూడదన్నారు. నెల్లూరు ఎంపీ తన అనుచరుడితో అక్రమ మైనింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గనులను స్వాధీనం చేసుకుని మైనింగ్ జరగకుండా చూడాలని కోరారు.

13న విభిన్న ప్రతిభావంతులకు జాబ్ మేళా

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుచానూరు రోడ్డు, పద్మావతీపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో గల ఉప ఉపాధి కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు విభిన్న ప్రతిభావంతులకు జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఆ మేరకు జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఎస్.వెంకటరమణ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఆర్‌కేర్, జాగృతి ఎస్ఆర్ సర్వీసెస్, కేఎఫ్‌సీ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పది పాస్/ఫెయిల్, ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్హత కలిగి 18 నుంచి 30 ఏళ్లలో ఉన్న స్త్రీ, పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పూర్తి బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరవ్వాలని, మరిన్ని వివరాలకు 9392923884లో సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ''డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సీఎస్.జీఓవీ.ఇన్'' అనే వెబ్‌సైట్లో తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 8 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 71,001 మంది స్వామివారిని దర్శించుకోగా 28,637 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.25 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

సీనియారిటీ జాబితా విడుదల

చిత్తూరు కలెక్టరేట్ : జోన్-4 పరిధిలోని చిత్తూరు జిల్లా గవర్నమెంట్ మేనేజ్‌మెంట్ స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుంచి గ్రేడ్ 2 హెచ్ఎం ఉద్యోగోన్నతుల సీనియారిటీ జాబితా విడుదల చేసినట్లు వైఎస్సార్ కడప జిల్లా ఆర్జేడీ శామ్యూల్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జోన్-4 పరిధిలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న గవర్నమెంట్ మేనేజ్‌మెంట్‌లో స్కూల్ అసిస్టెంట్ తాత్కాలిక సీనియారిటీ జాబితా విడుదల చేశామన్నారు. ఈ జాబితా www.rjdrekadapa.bofrpot.com లో నమోదు చేసినట్లు తెలిపారు. సంబంధిత జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 10వ తేదీలోపు తగిన ఆధారాలతో చిత్తూరు డీఈఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

డీపీటీఓ బాధ్యతల స్వీకరణ



వెంకట్రావ్, నూతన డీపీటీఓ

తిరుపతి అర్బన్: జిల్లా ప్రజారవాణా అధికారి (డీపీటీఓ)గా వెంకట్రావ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా నుంచి ఆయన బదిలీపై జిల్లాకు విచ్చేశారు. ఇక్కడ డీపీటీవోగా పని చేస్తున్న నరసింహులు ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ పొందారు. ఈ క్రమంలో వెంకట్రావ్‌ను తిరుపతి జిల్లాకు బదిలీ చేశారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు 608 మంది హాజరు

తిరుపతి అర్బన్: జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షకు గురువారం 608 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 911 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా.. వారిలో 303 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

● పరిణయోత్సవం..పరిపూర్ణం



తిరుమలలో శ్రీపద్మావతి శ్రీనివాసుల పరిణయ మహోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఎదుర్కోలు కార్యక్రమాలు నేత్రపర్వంగా సాగాయి. - తిరుమల

● బండ వేషం..గంగమ్మ పరవశం



తిరుపతిలో జాతర శోభ ఉట్టిపడుతోంది. శ్రీతాతయ్యగుంట గంగ జాతరలో భాగంగా రెండో రోజు భక్తులు బండ వేషాలతో హోరెత్తించారు. - తిరుపతి కల్చరల్

● బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గోనుపల్లి నుంచి స్వామివారు కోనకు చేరుకున్నారు. - రాపూరు

ప్రజాస్వామ్యమా..

పోలీస్ రాజ్యమా!

విజయవాడలో 'సాక్షి' ఎడిటర్ ఆర్.ధనంజయ రెడ్డి నివాసంలో పోలీసుల సోదాలపై జిల్లాలోని జర్నలిస్ట్‌లు కదం తొక్కారు. అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు మిన్నంటించారు. ఇది ప్రజాస్వామ్యమా.. పోలీసు రాజ్యమా.. అంటూ నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే వీధి పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇస్తున్న తిరుపతి జర్నలిస్టులు

ఉన్నతంగా ఆలోచన చేయాలి



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల అంశంపై ఉన్నతంగా ఆలోచన చేయాల్సి ఉంది. పత్రికలో వచ్చిన కథనంపై ప్రభుత్వాలు స్పందించి ఆ సమస్యను సరి చేయాల్సి ఉంది. అంతే తప్ప తమకు వ్యతిరేకంగా కథనాలు వస్తే వారిని భయాందోళనకు గురిచేయడం సమాజానికి మంచిది కాదని మా ఉద్దేశ్యం.

– మురళి, తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

నెల రోజుల్లోనే మూడు సార్లు దాడులు



నెల రోజుల వ్యవధిలోనే ఓ పత్రికపై మూడు సార్లు కక్ష పూరితంగా దాడులు చేయడం బాధాకరం. ఓ వైపు పత్రికా కార్యాలయాలపై దాడులు చేస్తున్నారు. మరో వైపు జర్నలిస్టులపై భౌతిక దాడులు చేపడుతున్నారు. ఎడిటర్ స్థాయి వ్యక్తుల ఇంట్లో పోలీసులు సోదాలు ఎంటి?.

– మబ్బు నారాయణరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



ఎడిటర్ స్థాయిలో పనిచేస్తున్న ఓ వ్యక్తి నివాసంలో పోలీసులు చొరబడి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంటో. కక్ష సాధింపు చర్యలు మంచి పద్ధతి కాదు. ప్రధానంగా జర్నలిస్టులుపై కుట్రలు చేయడం, దాడులు చేయడం లాంటివి మానుకోవాలి.

– విజయయాదవ్, జాప్ జిల్లా అధ్యక్షులు

కొత్త పద్ధతికి శ్రీకారమా?



కొత్త పద్ధతికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తమకు ఇష్టం లేని కథనం వస్తే జర్నలిస్ట్‌పై దాడి చేస్తే.. మరోసారి వ్యతిరే కథనాలు రావనుకోవడం అవివేకం. పత్రికలు మంచి, చెడు రెండింటినీ ప్రచురించడం సహజం. – లోకేష్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్

'సాక్షి'పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

- సాక్షి ఎడిటర్ నివాసంలో సోదాలు
- మండిపడిన జిల్లాలోని జర్నలిస్టులు
- జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన నిరసనలు

తిరుపతి అర్బన్: కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోతోందని జర్నలిస్ట్‌లు ధ్వజమెత్తారు. సాక్షి ఎడిటర్ ఆర్.ధనంజయరెడ్డి ఇంట్లో పోలీసుల సోదాలపై విరుచుకుపడ్డారు. గురువారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఇదేమీ రాజ్యం ఇదేమి రాజ్యం.. జర్నలిస్టులపై దాడులు సిగ్గుచేటు, జర్నలిస్టులకు మద్దతుగా సామాన్యులు సైతం నిలబడాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం పలువురు జర్నలిస్ట్‌లు మాట్లాడుతూ సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డి ఇంట్లోకి పోలీసులు చొరబడి సోదాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై ఖండన ఇవ్వాలే తప్ప భౌతికదాడులకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత 30 ఏళ్లుగా ఏ ప్రభుత్వంలోనూ ఇలాంటి దాడులు చూడలేదన్నారు. నెల రోజుల క్రితం సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డిపై క్రిమినల్ కేసులు పెట్టడం, ఆ తర్వాత ఏలూరు జిల్లా సాక్షి కార్యాలయంపై దాడి చేయడం, శ్రీకాళహస్తిలో సాక్షి విలేకరి శ్రీనివాసులుపై భౌతిక దాడులు చేయడం, ఇప్పుడు తాజాగా మళ్లీ సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలు చేయడం బాధాకరమన్నారు. వీటన్నింటినీ చూస్తుంటే బ్రిటీష్‌పాలన గుర్తుకొస్తోందన్నారు. తీరు మార్చుకుంటే కూటమి ప్రభుత్వానికి జర్నలిస్టులు బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.



చిల్లకూరు : గూడూరు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న పత్రికా ప్రతినిధులు

'సాక్షి' ఎడిటర్ ఇంటిపై దాడి సిగ్గుచేటు

చిల్లకూరు: సాక్షి దినపత్రి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి ఇంట్లోకి గురువారం పోలీసులు అక్రమంగా ప్రవేశించడంతో పాటుగా భయానక వాతావరణం సృష్టించడాన్ని నిరసిస్తూ గూడూరులో ప్రతికా విలేకర్లు, మీడియా ప్రతినిధులు నిరసన చేపట్టారు. అనంతరం గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మీడియా అనేది సమాజానికి మేలు చేసేలా ఉంటుందని, అయితే నేడు దాన్ని అణగదొక్కేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి మహిళలను భయాందోళనలకు గురి చేయడం సబబుకాదన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయన వ్యక్తి గత స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా కుట్ర పూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ప్రతికా విలేకర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు



జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదు. సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు చేయడం సరికాదు. ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు చేయలేదు. కొత్త సంస్కృతికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ప్రమాదంగా భావిస్తున్నాం.

– సహదేవ్ కేతారి, సీనియర్ జర్నలిస్ట్, తిరుపతి

సాక్షిపై వేధింపులు దారుణం



సాక్షి పత్రికపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటు. పదేపదే సాక్షి దినపత్రికలో పనిచేస్తున్న వారిని భయాందోళనకు గురిచేయడం బాధాకరం. – కలుపల్లి సురేంద్రరెడ్డి, ఏపీ మీడియా ఫెడరేషన్ కో-ఆర్డినేటర్

కుట్రలు చేయడం మంచిది కాదు



ఓ పత్రికపై కుట్రలు చేయడం మంచిది కాదు. పత్రికల్లో పలు కథనాలు వస్తుంటాయి. అందులో తప్పులు ఉంటే వాస్తవాలను తెలియజేయవచ్చు.

– శివమూర్తి, సీనియర్ జర్నలిస్టు

జర్నలిస్టులపై దౌర్జన్యాలు సిగ్గుచేటు



కూటమి సర్కార్ పదేపదే జర్నలిస్టులపై దౌర్జన్యాలకు పాల్పడడం సిగ్గుచేటు. వ్యతిరేకంగా కథనాలు వస్తే వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగడం మంచి పద్ధతికాదు.

– గిరిబాబు, తిరుపతి జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు

పత్రికా స్వేచ్ఛను హరించొద్దు



వాస్తవాలను ప్రజలకు చేరవేసే బాధ్యతతో సమాచార మాధ్యమాలు పనిచేస్తాయి. అలాంటి వాటిపై కక్ష సాధింపు చర్యలు ప్రమాదకరం.

– రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ టీచర్, తిరుపతి

జర్నలిజానిది కీలక పాత్ర



ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధి జర్నలిస్టు. వారిపై దాడులు చేయడం దారుణం.

– కృష్ణారావు, విశ్రాంత అధ్యాపకులు, తిరుపతి

వెకేషన్ కోర్టుల జడ్జిల నియామకం

తిరుపతి లీగల్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు జిల్లా జడ్జి కోర్టులకు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఈనెల 12 నుంచి జూన్ 13వ తేదీ వరకు రాష్ట్ర హైకోర్టు వేసవి సెలవులను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా అత్యవసర కేసులను దాఖలు చేసుకోవడానికి వెకేషన్ కోర్టు ఏర్పాటుచేసి ఇద్దరు జడ్జిలను రెండు పీరియడ్లలో విధులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈనెల 12 నుంచి 28వ తేదీ వరకు మదనపల్లి రెండవ అదనపు జిల్లా జడ్జి పీవీఎస్.సూర్యనారాయణ మూర్తి వెకేషన్ జడ్జిగాను, ఈనెల 29 నుంచి జూన్ 13వ తేదీ వరకు తిరుపతి పదవ అదనపు జిల్లా జడ్జి టీ.రామచంద్రుడును వెకేషన్ జడ్జిగా విధులు నిర్వహించాలని పేర్కొంది. మొదటి పీరియడ్లో జడ్జి సూర్యనారాయణ మూర్తి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏఏ ప్రాంతాల్లో వెకేషన్ కోర్టు విధులు నిర్వహిస్తుందో షెడ్యూల్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది.

తీరంలో అలెర్ట్



వాకాడు : గ్రామస్తులతో కలసి నిఘాలో ఉన్న పోలీసులు

వాకాడు/కోట: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో సముద్ర మార్గం గుండా అనుమానితులు, చొరబాటుదారులు, ఉగ్రవాదులు చొరబడకుండా మైరైన్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. చిల్లకూరు, కోట, వాకాడు మండలాల్లోని తీర ప్రాంతాల భద్రతపై మెరైన్ పోలీసులు స్థానిక పోలీసులతో కలసి గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉగ్రవాదులు గ్రామాల్లోకి ప్రవేశించకుండా అవగాహన కల్పిస్తున్నారు.

మాక్ డ్రిల్: స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులు మారువేషాలలో బోట్లపై వచ్చి తీర ప్రాంత గ్రామాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఒకవేళ ఉగ్రవాదులు చొరబడితే ఎలా పోరాడాలి, ఎలా రక్షణ పొందాలన్న అంశంపై గురువారం కోట మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తీర ప్రాంతం గోవిందపల్లిపాళెంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ మాక్‌డ్రిల్ నిర్వహించారు. యుద్ధభయాలు కమ్ముకుంటున్న వేళ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడం, ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ఏం చేయాలనేదానిపై సాధారణ పౌరులకు, మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా వివరించారు. గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఎస్పీ గీతాకుమారి, డీఎఫ్ఓ రమణయ్య, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మంజుల, ఆర్డీఓ క్రిష్ణయ్య, తహసీల్దార్ జయజయరావు తదితరులు పాల్గొన్నారు.



కోట: గోవిందపల్లిపాళెంలో మాక్‌డ్రిల్



న్యాయమూర్తులకు వేసవి సెలవులు

తిరుపతి లీగల్ : అదనపు జిల్లా జడ్జి కోర్టులకు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఈ నెల 12 నుంచి జూన్ 13వ తేదీ వరకు రాష్ట్ర హైకోర్టు వేసవి సెలవులు ప్రకటించింది. ఇందులో భాగంగా న్యాయమూర్తులకు 14 రోజుల చొప్పున సెలవులిచ్చింది. ఈనెల 13 నుంచి ఈనెల 26వ తేదీ వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక, తిరుపతి నాల్గవ అదనపు జిల్లా జడ్జి జీ.అర్చన, తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి రామ్‌గోపాల్, చిత్తూరు ఫోక్సో కోర్టు జడ్జి ఎం.శంకర్ రావు, తిరుపతి పదవ అదనపు జిల్లా జడ్జి టీ.రామచంద్రుడు, చిత్తూరు 8వ అదనపు జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి, పీలేరు 9వ అదనపు జిల్లా జడ్జి ఏ మహేష్ సెలవు పై వెళ్లడానికి అనుమతిచ్చింది. అలాగే ఈనెల 30 నుంచి జూన్ 12వ తేదీ వరకు చిత్తూరు ఒకటవ అదనపు జిల్లా జడ్జి ఎస్.రమేష్, మదనపల్లి రెండవ అదనపు జిల్లా జడ్జి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి ఎం.గురునాథ్, మదనపల్లి ఏడవ అదనపు జిల్లా జడ్జి ఆర్.శ్రీలత, చిత్తూరు 9వ అదనపు జిల్లా జడ్జి ఎస్.శ్రీనివాసరావు, తిరుపతి రాష్ట్ర ఎర్రచందనం కేసుల విచారణ సెషన్స్ జడ్జి ఏ.నరసింహమూర్తి, శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ వేసవి సెలవులపై వెళ్లడానికి అనుమతిచ్చింది. అదే విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, ఉమ్మడి చిత్తూరు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎంఎస్.భారతి, మదనపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.శిరీష, పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్సీ రాఘవేంద్ర, పుంగనూరు సీనియర్ సివిల్ జడ్జి అరీప్‌షేక్ ఈనెల 13 నుంచి 26వ తేదీ వరకు వేసవి సెలవులపై వెళ్లడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్జి అనుమతిచ్చింది. ఈనెల 30 నుంచి జూన్ 12వ తేదీ వరకు చిత్తూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మజ, మదనపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.జయలక్ష్మి, తిరుపతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డీ.విజయసారథి రాజు, తిరుపతి అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.సునీత రాణి, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి వీ.ఆదినారాయణలు సెలవుల పై వెళ్లడానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

దుమ్ము.. ఎగజిమ్ము!



ఎర్రమట్టి దుమ్ముతో కమ్ముకుపోయిన చిన్న పాండూరు

గ్యాస్ పైపులైన్ల పేరుతో అడ్డగోలు తవ్వకాలు

- రోడ్డుకు అడ్డంగా మట్టి కుప్పలు
- వాహన రాకపోకలకు ఇబ్బందులు
- పంచాయతీ నీటి సరఫరా పైపులైన్లు ధ్వంసం
- పట్టించుకోని అధికారులు

వరదయ్యపాళెం: సత్యవేడు–కదూరు కూడలి ప్రధాన రోడ్డు మార్గంలో చిన్నపాండూరు మీదుగా వరదయ్యపాళెం మండలం దుమ్ము కొట్టుకుపోతోంది. గ్యాస్ పైప్‌లైన్ కోసం ఆర్అండ్‌బీ రోడ్డు పక్కనే ఇష్టారాజ్యంగా తవ్వేసి వదిలేయడంతో స్థానికులు అవస్థలు పడాల్సి వస్తోంది. పలు పంచాయతీలకు సంబంధించిన తాగునీటి పైపులు సైతం ధ్వంసం చేయడం.. ఆపై వాటిని ఇంతవరకు మరమ్మతులకు గురిచేయక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఇంతజరుగుతున్నా ఏ ఒక్క అధికారీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

శ్రీసిటీ పారిశ్రామికవాడకు ఆర్అండ్‌బీకి చెందిన ప్రధాన రోడ్డు మార్గానికి ఇరువైపులా గ్యాస్ పైపులైన్, నీటి పైపులైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్యాస్ పైపులైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యానాదివెట్టు నుంచి చిన్న పాండూరు వరకు గత రెండు వారాలుగా పనులు చేపడుతున్నారు. అయితే రోడ్డుకు ఆనుకుని అడ్డదిడ్డంగా పనులు చేపడుతుండడంతో స్థానికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

దుమ్ము కొట్టుకుపోతున్న చిన్న పాండూరు

ప్రధాన రోడ్డుకు ఆనుకుని చిన్న పాండూరు, యానాదివెట్టు గ్రామాలు ఉన్నాయి. పైపులైన్ ఏర్పాటు కారణంగా రోడ్డుకు ఇరువైపులా గోతులు తీసి మట్టిని రోడ్డుపై నిల్వ ఉంచారు. ఆ మార్గం గుండా వచ్చే వాహన తాకిడికి ఎర్రటి దుమ్ము కమ్మేస్తోంది. రోడ్డుకు ఆనుకుని ఉన్న కుటుంబాల వారు, దుకాణదారులు దుమ్ముకొట్టుకుపోతున్నారు. వ్యాపారాలు లేక దుకాణలను సైతం మూసుకుని వెళ్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న పలు కుటుంబాల వారు ఈ పనులు పూర్తయ్యేంత వరకు ఇక్కడ ఉండలేమని ఆందోళన చెందుతున్నారు. కనీసం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ దుమ్ము లేవకుండా నీటిని కూడా చల్లడం లేదు.



చిన్న పాండూరు వద్ద ధ్వంసమైన పంచాయతీ పైపులైన్లు

పట్టించుకోని యంత్రాంగం

ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా గ్యాస్ పైపులైన్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నప్పటికీ నియంత్రించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా రోడ్లను సైతం తవ్వేస్తున్నా ఆర్ అండ్ బీ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. పంచాయతీ ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్లను ధ్వంసం చేస్తున్నా మండల పరిషత్ అధికారులు పత్తాలేకుండా పోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డుకడ్డంగా మట్టికుప్పలను నిల్వ చేసి వాహనదారులు సైతం ప్రమాదాలకు గురవుతున్నా పోలీస్ యంత్రాంగం సైతం తమకెందుకులే అన్నట్టు మిన్నకుండిపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాకపోకలకు అవస్థలు



రోడ్డుకు అడ్డంగా మట్టికుప్పల నిల్వతో రాకపోకలకు అవస్థలు

పైపులైన్ కోసం గోతులు తీసి మట్టికుప్పలను పలుచోట్ల రోడ్డుకడ్డంగా నిల్వ ఉంచడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రధానంగా చిన్న పాండూరు, యానాది వెట్టు మధ్యలో ఇటీవల తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. కనీసం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ వారి సిబ్బంది ద్వారా భద్రతా పరమైన చర్యలు గానీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు గానీ చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ధ్వంసమైన తాగునీటి పైపులైన్లు



ధ్వంసమైన కోవూరుపాడుకు వెళ్లే పైపులైను

గ్యాస్ పైపులైన్ పనుల కారణంగా యానాదివెట్టు, కోవూరుపాడు, చిన్న పాండూరు, రాచర్ల అరుంధతివాడ గ్రామాలకు నీటి సరఫరా జరిగే పైపులైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. హిటాచీ యంత్రాలతో తీసిన గోతుల కారణంగా పైపులైన్లు దెబ్బతిన్నాయి. రెండు వారాలుగా గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. పంచాయతీ పరిధిలో పైపులైన్ కోసం తవ్వకాలు జరిగే సమయంలో ప్రాథమిక సమాచారం కూడా స్థానిక సర్పంచులకు ఇవ్వడం లేదు. ముందస్తు సమాచారమిస్తే పంచాయతీ ద్వారా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సర్పంచులు చెబుతున్నారు.

ఊరు వదిలి వెళ్లాల్సిందే



గత రెండు వారాలుగా చిన్న పాండూరులో ఎర్రమట్టి దుమ్ము ధాటికి నిలవలేకపోతున్నాం. రోడ్డుకు ఆనుకుని టైలరింగ్ దుకాణం ద్వారా ఉపాధి పొందే నేను దుమ్ము కారణంగా పనులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. నిత్యం వాహనాల తాకిడికి, ఎండ వేడిమికి ఒక్కసారిగా పొగమంచు వలె దుమ్ము చుట్టుకుపోతోంది. కనీసం ట్యాంకర్‌తో నీళ్లయినా చల్లితే దుమ్మును నియంత్రించవచ్చు.

– వెంకటేష్, టైలర్, చిన్న పాండూరు

పది రోజులుగా నీళ్లు లేవు



చిన్న పాండూరు అరుంధతివాడ నుంచి కోవూరుపాడు గ్రామానికి పంచాయతీ నీరు సరఫరా అవుతోంది. పది రోజుల క్రితం గ్యాస్ పైపులైను కోసం తీసిన గోతి కారణంగా నీటి పైపులైన్ ధ్వంసమైంది. ఇప్పటి వరకు దాన్ని మరమ్మతులు చేయలేదు. తాగునీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.

– రాంబాబు, స్థానికుడు, కోవూరుపాడు

నయా ఫాసిజాన్ని ఎదుర్కొందాం



సభలో ఐక్యత చాటుతున్న సీపీఎం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: ఎనభై ఏళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన ఫాసిజాన్ని ప్రాణాలకు సైతం తెగించి ఎర్రసైన్యం ఎదుర్కొందని, ప్రస్తుతం విజృంభిస్తున్న నయా ఫాజిజాన్ని విశాల ఐక్య వేదికగా ప్రజలందరినీ కలుపుకుని ఎదుర్కొందామని సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఏంఏ.బేబి పిలుపు నిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతి వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఫాసిజంపై ప్రజాసైన్యం విజయ స్ఫూర్తితో గురువారం కచ్చపి ఆడిటోరియంలో బహిరంగ సభ నిర్వహించారు. దీనికి ముందు ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న ఎమ్మెస్.సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి కచ్చపి ఆడిటోరియం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గతంలో హిట్లర్, ముస్సోలిని వంటి కొంత మంది ఫాసిజంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేస్తే రష్యాలో స్టాలిన్ సారథ్యంలో వారిని ఎదుర్కొని ఫాసిజాన్ని కూకటివేళ్లతో నిర్మూలించారని గుర్తుచేశారు. ఫాసిజంపై ఎర్రజెండా మాత్రమే పోరాడిందన్నారు. ఏప్రిల్ 22న పెహల్గామ్ ఘటనలో 22 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, దీన్ని తాము ఖండిస్తున్నామని తెలిపారు. పొలిట్ బ్యూరో బీవీ.రాఘవులు మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల దాడి నుంచి రక్షణ లేదని, ప్రజా రక్షకుడని చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్‌కు ఇవి పట్టవా అని ప్రశ్నించారు. కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, సీపీఎం జిల్లా నేతలు నాగరాజు, కందారపు మురళి, పుల్లయ్య, జనార్ధన్, సుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, జయచంద్ర, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



మృతి చెందిన బట్టా రమణయ్య

వాకాడు: మండలంలోని కల్లూరు కొత్తపాళెం గ్రామ సమీపంలో గురువారం గుర్తుతెలియని వాహనం ఢీకొని గ్రామానికి చెందిన బట్టా రమణయ్య(50) బేల్దారి మృతిచెందాడు. పొలం పనులు ముగించుకుని రోడ్డుపై నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. మృతదేహాన్ని పశువుల కాపర్లు గుర్తించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాలిరెడ్డిపాళెం ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు ఉన్నాడు.

గంగమ్మా.. కరుణించమ్మా



గంగమ్మతల్లికి సారెను ఊరేగింపుగా తీసుకొస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

- గంగమ్మకు సారె సమర్పించిన భూమన

తిరుపతి కల్చరల్: తిరుపతి గ్రామదేవత శ్రీతాతయ్యగుంట గంగమ్మకు టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్‌ఆర్‌సీపీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి గురువారం సంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. అమ్మవారి ఆలయ మహద్వారం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, చీర, రవిక పూలమాలలతో కూడిన సారెను నెత్తిన పెట్టుకొని పార్టీ నేతలతో కలిసి ఆయల ప్రదక్షిణ చేసి అమ్మవారికి సారెను సమర్పించారు. గంగమ్మ తల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు వంశీ, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ కట్టా గోపీయాదవ్, గ్రీన్‌సెల్ అధ్యక్షుడు మద్దాలి శేఖర్ రాయల్, పార్టీ సీనియర్ నేతలు తొండమనాటి వెంకటేశ్వర్‌రెడ్డి, తులసీ యాదవ్, నీలం బాలాజీ, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు

తిరుపతి లీగల్: చెక్కు బౌన్స్ కేసులో రామచంద్రాపురం మండలం, శాఖమూరి కండ్రిగకు చెందిన బీ.వసంతకుమార్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి గురువారం తీర్పుచెప్పారు. ఫిర్యాది తరఫు న్యాయవాది మనోహర్ తెలిపిన వివరాల మేరకు... తిరుపతి, యాదవ కాలనీకి చెందిన ఎం కృష్ణప్రసాద్ వద్ద వసంతకుమార్ 2020 ఫిబ్రవరి 5వ తేదీ 17 లక్షల రూపాయలను అప్పుగా తీసుకున్నాడు. దానికి గాను ప్రోనోటు రాసి ఇచ్చాడు. ఆ సొమ్ము చెల్లించే క్రమంలో 2022 జూలై రెండో తేదీ 23 లక్షలకు ఓ చెక్కును అతను కృష్ణప్రసాద్‌కు ఇచ్చాడు. ఆ చెక్కు బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. దీంతో కృష్ణప్రసాద్ కోర్టులో చెక్కు బౌన్స్ కేసు దాఖలు చేశాడు.

బంగారు గాజుల చోరీ కేసులో నిందితుల అరెస్ట్

తిరుమల: తిరుమలలోని రాంభగీచా బస్టాండ్లో ఓ వృద్ధురాలిని చుట్టుముట్టి ఆమె దృష్టిని మరల్చి గాజులను దోచుకున్న దొంగల ముఠాలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బుధవారం బాపట్ల జిల్లా, తిమ్మినేనిపల్లికి చెందిన రవికుమార్ కుటుంబ బస్సు ఎక్కుతున్న క్రమంలో దొంగలు ఆయన మాతృమూర్తిని చుట్టిముట్టి ఆమె చేతికి ఉన్న బంగారు గాజులను చోరీ చేశారు. దీనిపై బాధితుడు తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. అందులో భాగంగా దాదాపు ఏడుగురు ఈ చోరీలో పాల్గొన్నట్లు తేల్చారు. వారిలో నలుగురిని అదుపులోకి తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి వద్దే ఆభరణాలు ఉన్నట్లు సమాచారం.

ఎర్రచందనం కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

తిరుపతి లీగల్: శేషాచలం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరికి, తరలిస్తున్న కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ ఆరు లక్షల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి రాష్ట్ర ఎర్రచందనం కేసుల విచారణ ప్రత్యేక సెషన్స్ జడ్జి నరసింహమూర్తి గురువారం తీర్పు చెప్పారు. అన్నమయ్య జిల్లా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కె శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ ఈశ్వరనాయుడు తెలిపిన వివరాల మేరకు.. 2019 జూన్ మూడో తేదీ అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, రంగారెడ్డి కాలనీకి చెందిన బీ.అమరేష్ అలియాస్ అమరేష్ నాయక్, మోతీనగర్‌కు చెందిన చెన్నూరు నిరంజన్, మరో వ్యక్తితో కలిసి శేషాచలంలో ఎర్రచందనం చెట్లను నరికి 60 కిలోల బరువు గల రెండు దుంగలను కారులో తరలిస్తూ పీలేరు మండలం, పాచరామాకులపల్లి తాండ వద్ద పీలేరు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులు అమరేష్, నిరంజన్‌తోపాటు షేక్‌బాబా ఫక్రుద్దీన్‌పై కేసు నమోదు చేశారు. ముగ్గుర్నీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా.. నేరం ఇద్దరిపై రుజువు కావడంతో న్యాయమూర్తి వారికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

ఈ తరహా ప్రకటనలపై డిస్కౌంట్

SAKSHI 99122 20586, 9951602971
Mail id: tptadvtsakshi@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్‌ప్లాట్స్ పేరూరు తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్,ఇల్లులు,విల్లాస్,అపార్ట్‌మెంట్స్,ల్యాండ్స్ లీసికివ్వబడును&అమ్మించబడును.7997461827

PLOT FOR SALE

■ తిరుపతి గంగమ్మ జాతర శుభాకాంక్షలు. తిరుచానూరు to రేణిగుంట రాక ముందే యోగానంద కాలేజీ ఆనుకొని 40 ఫీట్స్ సీసీ రోడ్స్, UG డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ, TAPS, పార్క్‌తో వెంటనే ఇల్లు, Apartment కట్టుకొనే Tuda అప్రూవల్ గల KVRR HighLands వెంచర్ నందు 100% వాస్తు Plots అమ్మబడును. Call: 95055 02346.

■ Daily 170 EMI 60 Sqyds 2.5 Lakhs Near Hyd International Airport near Shadnagar & 100 Sq.yds 2 Lakhs Near Gajwel 8978181683

Wanted

■ Wanted Teachers : IIT FACULTY (6-10), Salary: 40K depend on Skills Maths , Physics, Chemistry , English, Contact: 63098 54345.

■ ప్రముఖ కంపెనీలో టీం లీడర్‌గా తిరుపతి, చిత్తూరు, మదనపల్లిలో పనిచేయుటకు (స్త్రీ/పు) కావలెను. Qua: Inter ఆపైన,సంప్రదించండి.94403 51657.

■ Rankers English High School, Mittoor, Chittoor Required Teachers Fluent in English Pre-Primary/ Primary/High School for all subjects Apply before 10.05.2025. 9885634546.

■ తిరుపతి శ్రీనివాస హోటల్ కపిలతీర్థం వద్ద పనిచేయుటకు టిఫిన్ మాస్టర్లు, క్లీనింగ్ స్టాఫ్, సర్వీస్ స్టాఫ్ కావలెను. సెల్: 70937 35578, 91005 93958.

■ Wanted Telecaller to Work in Educational Institution's in Tirupati. Cont: Veritas Sainik School. Call: 9966222141, 6301959922

■ Wanted Female Tele Callers (Part / Full Time). Salary + Incentives. Job Location: Tirupati. Contact Cell: 89776 15691.

■ తిరుపతి శ్రీకాళహస్తి హైవే మెల్లపాక వద్ద హోటల్ పద్మావతి నందు పని చేయుటకు సప్లయర్స్ కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 95504 97002.

■ Need Counsellor (F), Loc : Tirupati, Any Degree, Min 1yr Exp, Good Skills, Call: 8179895913

■ కష్టపడేవ్వే వారు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాలుగలైన్ల ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం

CONTACT : 9440166091, 9951602970

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కెఫిని మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎమ్. వీరభద్రరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 77022 76699
ఆస్తి తనిఖీ కొరకు : 92912 32223

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకువారికి తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

[illegible]

డిమాండ్ నోటీసు తేది: 07-06-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.07-06-2023 నాటికి రూ.57,49,722/- + వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర [illegible]

షెడ్యూల్ ఆస్తి వివరములు :

[illegible]

పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం తూర్పు నుండి పడమర : 70 అడుగులు లేదా 21.350 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 40 అడుగులు లేదా 12.200 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 2800 చ.అ.లు లేదా 311.11 చ.గజాల విస్తీర్ణం.

డాక్యుమెంట్ నెం. 1460/2009, తేది.24.06.2009 ప్రకారం శ్రీ పి. దేవరాజులు, తండ్రి: నాగయ్య గారికి చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ.30,35,000/- ధరావత్తు : రూ.3,03,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 18-06-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:09-06-2025 నుండి 17-06-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

1) [illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] https://baanknet.com/eauction-psb/x-login [illegible] support.baanknet@psballiance.com [illegible]

తేది: 08-05-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WE ARE HIRING

Energetic and passionate educators with fluency in english for the following Subjects are Invited to send your Resume.

OPEN POSITIONS

CBSE SCHOOL
Principal, Teachers For Mathematics, English, Biology.

JUNIOR COLLEGE
Sr. Lecturers in Physics, Chemistry, Mathematics

DEGREE COLLEGE
Computer Science, Arithmetic & Reasoning

ENGINEERING
Professors, Associate Professors, Assistant Professors in the Department of CSE, ECE, AI & DS, EEE.

Experience in the Concern field is desirable. Interested candidates may apply through e-mail.

Send Your Resume to Mail : careersvijayam@gmail.com

VIJAYAM

SRI VENKATESWARA EDUCATIONAL SOCIETY
North Rajupalem, Kodavaluru, SPSR Nellore, Pin : 524 316, website : www.svcn.ac.in

WANTED STAFF

★ Applications are invited for the following position.

S.No.	Position	Department	Qualification
1	Assistant Professor	C.S.E E.C.E Physics, Chemistry, Mathematics, English	First class Post Graduate in their relevant discipline
2	Associate Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
3	Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
4	Accountant	Accounts	M.Com / MBA (Finance) and Tally with experience
5	Wardens (Boys/Girls)	Hostel	Degree with experienced persons
6	Security Guards	Administration	10th / Inter with experienced persons
7	Tele Callers	Administration	Degree with experienced persons
8	Receptionist	Administration	Degree with experienced persons

★ Salary will be commensurate with qualification and experience.
★ Send your resume along with scanned copies of certificates to email: careers@svcn.ac.in
★ Interview date will be intimated personally after verification

Administrative Officer